

చల్లా బాబుపై దాడి యత్నం సిగ్గుచేటు


సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి చల్లా బాబుపై వైసీపీ గూండాలు పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం నిజాంపేటలో దాడికి పాల్పడ్డాన్ని సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. పుంగనూరు నియోజకవర్గంలో అరాచకం రాజ్యమేలుతోందని ప్రతిపక్ష పార్టీలపై కేంద్రీకరించి దాడులకు పాల్పడుతున్నారని, పోలీసు, న్యాయ వ్యవస్థ, రాజ్యం అచేతనంగా తయారయ్యాయని తీవ్రంగా విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షం ప్రచారకార్యక్రమాలకు అడుగడుగున ఆటంకం కల్పించడంపై ఆయన తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం నాడు రోడ్లకు అడ్డం నిలబడి కర్రలు, రాళ్లతో దాడులకు వైసిపి గూండాలు పాల్పడుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం అన్యాయమని అన్నారు. రానున్న రోజుల్లో అరాచకాలను సమిష్టిగా ఎదుర్కోవాలని రాజకీయ పక్షాలకు, ప్రజలకు పిలుపునిచ్చారు.

సిఎం వైఎస్ జగన్ పాలనలో

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : మంత్రి పెద్దిరెడ్డి


92 మందికి భూపట్టాలు పంపిణీ



భూపట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి- చౌడేపల్లి: సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మనపై చూపిస్తున్న అభిమానాన్ని మనమంతా తిరిగి చూపించాలని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలంలో మూడోరోజు పల్లెబాట కార్యక్రమం చేపట్టారు. ముందుగా బోయకొండ గంగమ్మను దర్శించుకుని ఆ తరువాత పల్లెల్లో పర్యటించారు. శనివారం మొత్తం 38పల్లెల్లో తిరిగి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తంగా పుంగనూరు నియోజకవర్గంలో ఎనిమిది రోజులపాటు 276 పల్లెలు పర్యటించారు. ప్రతి పల్లెలో మహిళలు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి హారతులతో ఘన స్వాగతం పలికారు.

చౌడేపల్లి మండలంలోని షికారిపాలెంలో భూపట్టాలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మొత్తం 92 మంది లబ్ధిదారులకు 160 ఎకరాల భూమికి పట్టాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని షికారుపాలెం, పక్షిరాజపురం వచ్చినప్పుడల్లా అందరూ పట్టాలు అడిగేవారని, ఈరోజు అది కార్యరూపం దాల్చి అందరికీ పట్టాలు అందిస్తున్నామని అన్నారు. హార్టీకల్చర్ ద్వారా బోరులు కూడా వేయడం జరుగుతుందని వివరించారు. మండలంలో 92 కుటుంబాలకు 160 ఎకరాల పైగా ఉన్న భూమికి పట్టాలు ఇస్తున్నామని, అందరూ మంచిగా వ్యవసాయం చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలిని కోరారు. బయటకి పోయి ఇబ్బంది పడే పరిస్థితి లేకుండా అందరూ గ్రామంలోనే స్థిరపడాలని కోరారు.



అదేవిధంగా రాష్ట్రం మొత్తం మీద సిఎం వైఎస్ జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకుని అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, సిఎం వైఎస్ జగన్ మంచి మనస్సుతో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు చేరుతున్నాయని కొనియాడారు. అందరూ జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న కషిని, చూపిస్తున్న అభిమానాన్ని తిరిగి ఆయనపై చూపించాలని కోరారు. ఆయన చేస్తున్న అభివద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి పెద్దఎత్తున వైసీపీలో చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మూడోరోజు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా అనేక పల్లెల్లో 30కి పైగా కుటుంబాలు వైసీపీలో చేరాయి. వారందరికీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మరోపక్క పక్షిరాజపురం, గజ్జలవారిపల్లి, దిగువగాజులవారిపల్లిలో అంగన్వాడీ భవనాలు, వెంగలపల్లిలో గ్రామ సచివాలయం, వైయస్సార్ హెల్త్ క్లినిక్, అంగన్వాడి భవనాలు ప్రారంభించారు.

ఇచ్చేది రూ.16 వేలు

ఉద్యోగం 200 కిలోమీటర్లకు అవతలా..

అడకత్తెరలో రెండో ఎఎన్ఎంలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఇచ్చే జీతం తక్కువైనప్పటికీ నివాస ప్రాంతాల్లోనే ఉద్యోగం కదా అంటూ 16 ఏండ్ల క్రితం రోగికళ్యాణి పథం క్రింద జిల్లాలో పెద్ద సంఖ్యలో రూ.4,5వేల జీతానికి ఎఎన్ఎం కోర్సు పూర్తి చేసిన మహిళలు ఉద్యోగాల్లో చేరారు. జీతాల పెంపు కోసం సాగించిన సుదీర్ఘ పోరాటాలతో ప్రస్తుతం రూ.16వేలు సాధించుకున్నారు. అయితే ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగానికి ఇచ్చే జీతాలనికి ఏమాత్రం పొంతన లేకున్నా సర్దుకుపోతున్న రెండో ఏఎన్ఎంలను కౌన్సిలింగ్ పేరుతో సుదూర ప్రాంతాలకు బదిలీలకు ప్రభుత్వం పూనుకోవడంతో వీరి పరిస్థితి అడకత్తెరలో ఇరుకున్న పోకచక్కలా తయారైంది. బిత్తెడు జీతంలో 150 నుంచి 200 కిలోమీటర్ల దూరానికి బదిలీలకు వైద్యఆరోగ్యశాఖ కౌన్సిలింగ్ పేరుతో పూనుకోవడంతో దిక్కుతోచని స్థితిలో ఆందోళన బాటపట్టారు.

సబ్ సెంటర్లు ఎత్తివేత

రెండో ఏఎన్ఎంలుగా విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాల సబ్‌సెంటర్లు ఎత్తివేడంతో సబ్‌సెంటర్ల పరిధిలో జిల్లా పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల పరిస్థితి ఆగమ్మగోచరంగా మారింది. జిల్లా వ్యాప్తంగా 140మంది రెండవ ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు. ఇందులో మెరిట్ సాధించిన 40మంది సచివాలయాల్లో ఏఎన్ఎంలు విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వం రెగ్యులర్ చేయడంతో రూ.30వేల జీతం పొందుతున్నారు. ఇలా ఉద్యోగం పొందిన వారు స్థానికంగా పనిచేస్తుంటే రూ.16వేల జీతం తీసుకుంటున్న రెండో ఏఎన్ఎంలు 150 నుంచి 200 కిలోమీటర్ల పరిధిలో ఉన్న వైఎస్ఆర్ ఆరోగ్యో క్లినిక్స్‌లో పనిచేయడం ఏలా సాధ్యమని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

అందరూ కుప్పం వైఎస్ఆర్ క్లీనిక్స్‌కు బదిలీ

వైద్య ఆరోగ్యశాఖ మండల పరిధిలోని వైద్యఆరోగ్య సబ్‌సెంటర్లను ఎత్తివేయడంతో జిల్లాలో పని చేస్తున్న వంద మందికి పైగా రెండో ఏఎన్ఎంలను కౌన్సిలింగ్ నిర్వహించి కుప్పం నియోజవర్గంలోని వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లకు బదిలీ చేసేలా వైద్యఆరోగ్యశాఖ కౌన్సిలింగ్ సిద్ధం అవుతోంది. చాలీచాలని జీతాలతో తమను సుదూర ప్రాంతాలకు బదిలీ చేసే ఎలా అంటూ రెండో ఏఎన్ఎంలు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. రెగ్యులర్ ఏఎన్ఎంలతో సమానంగా పని చేస్తున్న తమను రెగ్యులరైజ్ చేసి సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం సమజసమని అలా కాకుండా తక్కువ జీతాలు ఇస్తూ సుదూర ప్రాంతాలకు బదిలీ చేయడం పొమ్మనకుండా పొగపెట్టిన్నట్లే అవుతుందని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఆందోళన చేస్తున్న రెండో ఏఎన్ఎంలు

బదిలీల కౌన్సిలింగ్‌ను అడ్డుకుంటాం..



16 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇచ్చే జీతం రూ.16వేలు రెగ్యులర్ ఏఎన్ఎంలతో సమానంగా పనిచేస్తున్న ప్రభుత్వం మాత్రం జీతం పెంచడం లేదు. కౌన్సిలింగ్ పేరుతో కుప్పం ప్రాంతానికి బదిలీ చేస్తున్నారు. వైఎస్ఆర్ హెల్త్‌క్లీనిక్‌ల్లో పనిచేయాలి. ఇచ్చే జీతం తక్కువైనా... స్వంత ఊర్లో ఉద్యోగం కావడంతో సర్దుకుపోతున్నాం. సుదూర ప్రాంతాలకు బదిలీ చేస్తే ఇచ్చే జీతం ఏమాత్రం సరిపోదు. బదిలీల కౌన్సిలింగ్‌ను అడ్డుకుంటాం.

- విజయ, రెండో ఏఎన్ఎం

ప్రభుత్వ జీవో ఏం చేయలేం

ప్రభుత్వ జీవో ప్రకారం కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా సబ్‌సెంటర్స్ ఎత్తివేడయంతో ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రెండో ఏఎన్ఎంలను కుప్పం ప్రాంతాలంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లకు బదిలీ చేయాల్సి వస్తోంది. అర్హత ఉన్న వారు సచివాలయాల్లో అవకాశం వచ్చింది. మిగిలిన వారికి ఏదోచోట విధులు నిర్వహించాల్సిందే.

-డాక్టర్ ప్రకాశం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

పీఎంఈజీపీ పథకం యువతకు వరం

డీఆర్డీఏ పీడీ తులసి



సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్‌డిఎ పిడి తులసి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకంతో పరిశ్రమల స్థాపనకు మంచి అవకాశమని, దీన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి తెలిపారు. శనివారం చిత్తూరు డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పనపై జిల్లాస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఈపథకం ఒక వరం లాంటిదని అన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం ఆర్థిక మద్దతుతో పాటు సబ్సిడీ కూడా ఇస్తుందని తెలిపారు. అయితే లబ్ధిదారులు ఎంచుకునే పరిశ్రమలపై పూర్తి అవగాహనతో పాటు మార్కెటింగ్ సదుపాయాలు కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఎంచుకున్న ప్రాజెక్ట్‌తో మంచి ఫలితాలు సాధించవచ్చునని చెప్పారు. ప్రాజెక్ట్ విజయవంతం అయితే మంచి లాభాలతో పాటు పలువురికి ఉపాధి కల్పించవచ్చని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత వీటిపై మక్కువ చూపుతే సత్ఫలితాలు సాధించే అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కెవిఐసి నోడల్ ఆఫీసర్ కోటిరెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకంతో సులభతరంగా సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న అవకాశం ఉందన్నారు. ఈ పథకం ద్వారా తయారీరంగ కార్యక్రమాలకు రూ.50లక్షలు సేవారంగా విభాగానికి మరో రూ.20లక్షలు వరకు బ్యాంకు రుణం పొందవచ్చు అన్నారు. అలాగే మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 35శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ అందజేస్తున్నారు. ఎల్‌డిఎం శేషగిరి మాట్లాడుతూ యువతకు ఇది మంచి అవకాశమని ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పరిశ్రమలు స్థాపించే యువతకు బ్యాంకులు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఈవో బాబురెడ్డి, ఎసిబిహెచ్ చీఫ్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, ఎస్‌జిబి హెచ్‌ఓ వెంకటరత్నం, ఐపిఓ సంజీవ, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ, డిఆర్‌డిఏ డిపిఎంలు వెంకటేష్, రవి, ఇతర అధికారులు డిఆర్‌డిఏ సిబ్బంది లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

కుప్పం సిడిపిఓ పై చర్యలు తీసుకోవాలి

జిల్లా అంతట నిరసనలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కుప్పం ప్రాజెక్టులో అంగన్వాడీ వర్కర్లను వేధిస్తున్న సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ పిలుపుమేరకు జిల్లా అంతట నిరసన కార్యక్రమాలు జరిగాయని సిఐటియు జిల్లా కార్యదర్శి కే.సురేంద్రన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, కుప్పం ప్రాజెక్టులలో మండలాల కేంద్రాల్లోనూ నిరసన కార్యక్రమాలు చేపట్టి తహ్శీల్దార్లకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కుప్పం ప్రాజెక్టులో జరుగుతున్న వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు ఉన్న హక్కులను కూడా హరిస్తూ సెలవు పెట్టే హక్కులేదని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ఒకరోజు సెలవు పెడితే నెలరోజులు జీతం కోత విధించడం దారుణమన్నారు. వర్కర్లను భయభ్రాంతులకు గురిచేస్తూ వారి మధ్య ఐక్యతను చెడగొట్టి మానసిక ఇబ్బందులు గురిచేస్తుందని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న సిఐటియు, అంగన్వాడీ యూనియన్ నేతలు

జిల్లా ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 2023 నూతన ఆంగ్ల సంవత్సర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్‌శాఖ మాత్యులు కె.నారాయణస్వామి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి రాష్ట్ర స్త్రీ, శిశు, వికలాంగుల, వయో వద్ధులశాఖ మంత్రి కెవి.ఉష చరణ్, రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతికశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక, యువజనాభివద్ధి శాఖ మంత్రి ఆర్‌కె.రోజా, రాజంపేట, చిత్తూరు పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి, ఎన్.రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, కలెక్టర్ యం.హరి నారాయణన్, ఎస్‌పి వై.రిశాంత్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డీఆర్వో ఎన్.రాజశేఖర్‌లు జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కోవిడ్ నియమనిబంధనలు పాటిస్తూ వేడుకలు జరుపుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధితో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నామని తెలిపారు.

కొత్త ఏడాదిలో మరింత అభివృద్ధి పథంలోకి దూసుకెళ్దాం : నగర కమిషనర్

కొత్త ఏడాదిలో చిత్తూరు నగరపాలక సంస్థను అభివద్ధి పథంలోకి తీసుకెళ్లడానికి శక్తి వంచన లేకుండా కషి చేస్తామని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. 2023 జనవరి 1వతేదీ నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా నగర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ మాట్లాడుతూ... కొత్త ఏడాదిలో.. సరికొత్తగా చిత్తూరు నగరపాలక సంస్థను తీర్చిదిద్దడానికి నిరంతరం కష్టపడతామని, ఇప్పటికే నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు ఊపందుకున్నట్లు వివరించారు. కూడళ్ల సుందరీకరణ, స్మార్ట్ రోడ్ల అభివృద్ధి, చెత్తరహిత నగరంగా చిత్తూరు, స్వచ్ఛ చిత్తూరు, మొక్కల పెంపకం, పార్కుల అభివృద్ధి తదితర కార్యక్రమాలతో పాటు మౌలిక వసతులు కల్పనకు నగరపాలక సంస్థ కషిచేస్తున్నట్లు వివరించారు. నగరపాలక సంస్థ అభివద్ధిలో నగర ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

తల్లిదండ్రుల కలలను నిజం చేయండి : మేయర్ అముద

యువత, విద్యార్థులు రానున్న 2023 కొత్త ఏడాదిలో తమ తల్లిదండ్రుల కలలను నిజం చేయడానికి శ్రమించాలని నగర మేయర్ ఎస్.అముద పిలుపునిచ్చారు. నగర ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మేయర్ మాట్లాడుతూ.. నూతన ఏడాదిలో చిత్తూరు యువత, విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరుచుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి రావాలన్నారు. నూతన సంవత్సర వేడుకలను క్రమశిక్షణతో సంతోషంగా జరుపుకోవాలని... విచ్చలవిడి, చెడు పోకడలకు పోయి తల్లిదండ్రులకు సోకాన్ని మిగిల్చవద్దని విజ్ఞప్తి చేశారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు: ఎస్‌పి

జిల్లాలోని ప్రజలందరికీ, పోలీసు సిబ్బందికి చిత్తూరు జిల్లా ఎస్పీ వై.రిశాంత్‌రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. దేశంలో కోవిడ్ కేసులు వ్యాప్తి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజాభద్రత, ఆరోగ్యాన్ని దష్టిలో ఉంచుకొని న్యూఇయర్ వేడుకలను జరుపుకోవాలి. నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందోత్సవాలతో గడపాలని ఆకాంక్షిస్తు ఈ శుభ దినాన జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో మమేకమై తమతమ పరిధిలో గల సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, వద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాలను సందర్శించి వారి సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆదేశించారు.

సంక్షేమ పథకాలలో కోతలు ఆపాలి

జగనన్న ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలి

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు



వాడ గంగరాజు
సిపిఎం జిల్లా కార్యదర్శి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లా ప్రజలందరికీ సిపిఎం జిల్లా కమిటీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నదన్నారు. సంక్షేమ పథకాల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు ప్రభుత్వం నుండి నిరాశే ఎదురవుతున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, నవరత్నాల కింద పంపిణీ చేస్తున్న సహాయంలో కోత వల్ల ప్రజలకు అందాల్సిన పూర్తి ప్రయోజనాలు అందడం లేదన్నారు.. వయోవద్ధులు, వితంతువులకు ఆదరువుగా ఉన్న పెన్షన్లలో కూడా కోతలు పెడుతున్నారని, పింఛనుదారుల పేర్లతో ఆస్తులు ఉన్నట్లు తప్పుడు రికార్డులు చూపించడం, సెంటు, సెంటున్నర ఉన్న భూములను కూడా విస్తీర్ణం పెంచి నోటీసులు ఇచ్చి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా 300 యూనిట్ల కరెంటు వాడకం ఉంటే పెన్షన్ ఇవ్వబోమని అంటున్నారని, కుటుంబంలో ఒకరు ఏదో ఒకలబ్ధి పొందుతున్నారని వికలాంగులకు పెన్షన్ కోత పెట్టడం అన్యాయమని ప్రభుత్వాన్ని విమర్శించారు. ఓటు వేయలేదని, మరొక పార్టీకి చెందిన వారనీ కక్ష సాధింపులతో వేధించడానికి పెన్షన్లు, సంక్షేమ పథకాలు నిలిపివేస్తామని బెదిరించడం పరిపాటిగా మారిందని వ్యాఖ్యానించారు. అమ్మఒడి లబ్ధిదారులకు కూడా షరతులు పెట్టి 3.5లక్షల మందికి కోత విధించారని, ట్యాబ్‌ల పంపిణీ పేరుతో మరో 5లక్షల మందిని తగ్గిస్తున్నారని అన్నారు. అమ్మఒడి డబ్బులతో ట్యాబ్‌లు కొని కంపెనీలకు ప్రజాధనాన్ని కట్టబెడుతున్నారని వీటన్నింటివల్ల రానున్న కాలంలో సంక్షేమానికి పెద్దదెబ్బ తగులుతుందని సిపిఎం హెచ్చరిస్తున్నదన్నారు. రేషన్ డిపోలలో సంక్రాంతి సందర్భంగా బియ్యంతోపాటు పండుగ సరుకులు పంపిణీ చేయాలని కోరారు. రేషన్ సరఫరా కూడా అగమ్యగోచరంగా మారిందని, కరోనా సమయం నుండి కేంద్రం ఇచ్చే ఉచిత బియ్యంలో కూడా మోడీ ప్రభుత్వం కోతలు పెట్టడం దారుణమన్నారు. గతంలో లాగే సంక్రాంతి, ఇతర పండుగల సందర్భంగా ఇచ్చే సరుకుల కిట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు, ప్రజాపంపిణీ, సంక్షేమ పథకాల సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జనవరి 2వ వారంలో సచివాలయాల వద్ద రాయబారాలు, ధర్నాలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వదష్టికి సమస్యల తీవ్రతను తీసుకెళ్తామన్నారు. నవంబరు 27నే ప్రారంభిస్తామన్న జగనన్న ఇళ్ళ పరిస్థితి అతీగతీ లేకుండా పోయిందని, ఇల్లు కట్టడం పూర్తయితే తమకంటూ ఉండడానికి ఒక జాగా ఉంటుందని ఆశగా ఎదురు చూస్తున్న ప్రజలకు ఎటువంటి ఫలితం దక్కలేదన్నారు. నిర్మాణాలకు ఇవ్వాల్సిన నిధులు సక్రమంగా అందడం లేదని, ఇంటి నిర్మాణానికి 1.80 వేలు ఎటూ సరిపోవని, రూ.5 లక్షలు మంజూరు చేస్తే తప్ప ఇల్లు పూర్తయ్యే పరిస్థితి లేదన్నారు. పరిశ్రమల పేరుతో లక్షల ఎకరాలు తీసుకుని దుర్వినియోగం చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం పేదలను మాత్రం ఇల్లు కట్టుకోకపోతే ఇచ్చిన స్థలం వెనక్కు తీసేసుకుంటామని బెదిరించడం ఏ రకంగా న్యాయమని ప్రశ్నించారు.

నేడే పెన్షన్ల పండుగ

వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.2,750లు

జిల్లాలో 2,67,796 మంది లబ్ధిదారులకు రూ.73.04 కోట్లు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ సామాజిక పెన్షన్ రూ.2,750ల పెంపు నూతన సంవత్సరం జనవరి నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు జిల్లాలో 2,67,796 మంది లబ్దిదారులకు రూ.73.04కోట్లు పెన్షన్ రూపంలో అందజేయనున్నారు. ఆదివారం అంబేద్కర్ భవన్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్నట్లు ఇన్‌చార్జి కలెక్టర్ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు సామాజిక పింఛన్ల క్రింద అందజేస్తున్న రూ.2,500లను 2023 జనవరి 1 నుండి రూ.250లు పెంచి రూ.2,750లుగా అందించనుందని తెలిపారు. జిల్లాస్థాయి కార్యక్రమం చిత్తూరు అంబేద్కర్ భవన్‌లో జనవరి 1న ఆదివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నారని తెలిపారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ శాఖ మంత్రి నారాయణస్వామి, రాష్ట్ర విద్యుత్,అటవీ, పర్యావరణ శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజనాభివద్ధి శాఖ మంత్రి ఆర్‌కె.రోజా, రాజంపేట, చిత్తూరు పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి, ఎన్.రెడ్డప్ప, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని తెలిపారు.

జిల్లాలోని వదాప్య, వీవర్స్, వితంతు, అభయహస్తం, వికలాంగులు, కల్లుగీత కార్మికులు, హిజ్రాలు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు, డిఎం అండ్ హెచ్‌ఓ, సికెడియు, కళాకారులకు, సైనిక వెల్ఫేర్ కింద మొత్తం 2,67,796 మందికి రూ.73.04కోట్లు లబ్ధిపొందనున్నారని తెలిపారు. నియోజకవర్గాల వారీగా చిత్తూరులోని 28,903 మందికి రూ.7.98కోట్లు, జిడి నెల్లూరు లోని 43,381 మందికి రూ.11.79 కోట్లు, కుప్పంకు చెందిన 36,300 మందికి రూ.10.09 కోట్లు, నగరిలోని 23,279 మందికి రూ.6.34 కోట్లు, పలమనేరులోని 44,836 మందికి రూ.12.34 కోట్లు, పుంగనూరులోని 44,181 మందికి రూ.11.98 కోట్లు, పూతలపట్టుకు చెందిన 46,916 మందికి రూ.12.49 కోట్లు లబ్ధి పొందనున్నారని తెలిపారు.

పివికెయన్‌లో పీజీ కోర్సు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

విద్యార్థులో సామాజిక స్పృహ, ఉపాధి అవకాశాలకు అనుగుణంగా పివికెయన్ ప్రభుత్వ కళాశాలలో పీజీ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అనందరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంతో ఉన్నత ఆశయాలతో ఏర్పాటైన పివికెయన్ ప్రభుత్వ కళాశాల్లో నేరుగా స్పాట్ పీజీ అడ్మిషన్లకు విద్యార్థులు నమోదు చేసుకోవడానికి ఆఖరు తేదీ జనవరి 3లోపు చేసుకోవాలని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులను మేటి మానవ వనరుగా రూపొందించడానికి పివికెయన్ ప్రభుత్వ కళాశాల కృషి చేస్తోందని తెలిపారు. ఎంఎస్‌సి, జీయాలజీ, బాటనీ, ఆర్గానిక్ కెమిస్ట్రీ, ఎంకాం కోర్సులో ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అసక్తి ఉన్న విద్యార్థులు పీవికెయన్ ప్రభుత్వ కళాశాలలో నేరుగా ప్రవేశం పొందవచ్చిని తెలిపారు. మరిన్ని వివరాల కోసం కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ మోహన్ బెహ్రా 70131 05563, ఎంఎస్‌సి కోర్సులకు డాక్టర్ హరిబాబు 95500 26857, ఎంకాం కోర్సుకు డాక్టర్ మాసులామణి 81792 82687 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

కొంగొత్త ఆలోచనతో..2023

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ప్రజాదృష్టి

'గతం' అంతా మన మంచికే.. భవిష్యత్ మన చేతుల్లోనే ఉంది.. అంతా మంచే జరుగుతుందని ఆశిద్దాం.. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన సంస్కరణలు 2023 భారాల సంవత్సరంగా మారనుంది.. ఓ వైపు స్మార్ట్ మీటర్ల భారాలు, యూజర్‌ఛార్జీలు, నూతన విద్యా విధానం తదితరాలన్నీ జనానికి భారం కానున్నాయి.. మరోవైపు పాలకుల హామీలైన సిపిఎస్ రద్దు, కనీస వేతనం అమలు, ఖాళీల భర్తీ తదితరాలన్నీ నీటిమూటలే అయ్యాయి. అయితే బూర్జువా పార్టీలకు జనంపై భారాలేవీ పట్టడం లేదు.. సంస్కరణల అమల్లో కేంద్రంతోటే రాష్ట్ర ప్రభుత్వం 'సై' అంటోంది.

బ్రిటీష్‌కాలంలో తీసుకొచ్చిన 44 కార్మిక చట్టాలను కుదించి కార్మిక హక్కులు కాలరాసేలా కేంద్రం నిర్ణయిస్తే అందుకు వేదిక తిరుపతి అయ్యింది. కేంద్ర ప్రభుత్వానికి తలొగ్గిన జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ సంస్కరణలు, కార్మిక చట్టాలు, నూతన విద్యా విధానం తదితరాలన్నీ ముందుకు తీసుకెళుతున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలు సైతం ఈ సంస్కరణల అమలుకు వెనకడుగు వేస్తుంటే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం 'సై' అనడం వ్యతిరేకతను మూటగట్టుకోనుంది. సిపిఎస్ రద్దుచేసి ఒపిఎస్ నిర్ణయంపైనా స్పష్టత లేదు. కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం అమలు చేస్తామని చెప్పినా ఆచరణలో లేదు. టిటిడిలో 16వేల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు పనిచేస్తున్నా కనీస వేతనానికి నోచుకోకపోవడం గమనార్హం. గత 770 రోజులపైనే టిటిడి ఫారెస్టు కార్మికులు ఆందోళన చేస్తున్నా యాజమాన్యం పట్టీపట్టనట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేశారు సరే అద్దెబస్సులు పెరిగిపోయాయి. అంతేకాదు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలు పెండింగ్ ఉన్నాయి.

ఉమ్మడి జిల్లా విభజన పదవుల పందేరానికి ఉపయోగడింది తప్ప ప్రజల అభివృద్ధికి నోచుకోలేదు. ఇందులో భాగంగానే నగరి ఎంఎల్ఎ ఆర్‌కె రోజా మంత్రి కొత్తగా పదవి దక్కించుకున్నారు. పాలన అస్తవ్యస్థంగా తయారయ్యింది. ఓ వైపు జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్నా, రాష్ట్ర రహదారులు గుంతలమయమై ప్రయాణికులను వెక్కిరిస్తున్నాయి. సంక్షేమ పథకాలకే పరిమితమైన జగన్మోహన్ రెడ్డి జీతాలను సకాలంలో ఇచ్చే పరిస్థితి లేకుండా పోయింది. 'స్థానిక' సంస్థలు నిర్వీర్యం అయ్యాయి. సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు ఉత్సవ విగ్రహాలుగా మారిపోవడంతో వారిలో అంతర్గతంగా వ్యతిరేకత పెంచుకుంటున్నారు. సచివాలయాల వల్ల తమకు ప్రాముఖ్యత లేదని వారు వాపోతున్నారు. అధికార పార్టీలో ముఠా కుమ్ములాటలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికీ మంత్రి పెద్దిరెడ్డి, ఆర్‌కె రోజా మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలానే పరిస్థితి ఉంది. 'చెవిరెడ్డి' అందరివాడిలా కనిపిస్తున్నా నియోజకవర్గంలో వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రాంనారాయణరెడ్డి అయితే బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. అధికార పార్టీ చేస్తున్న అవినీతి అక్రమాలపైన ధ్వజమెత్తాల్సిన టిడిపి ప్రేక్షకపాత్ర పోషిస్తూ అపుడపుడు 'ఇదేం ఖర్మ' అంటోంది. ఇక జనసేనయితే ఓటింగ్ లేనివారే అభిమానులు ఎక్కువ. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంస్కరణల ప్రభావం, మతోన్మాదులను ఏకోన్ముఖంగా పోరాటాల రూపంలో అడ్డుకుంటోంది కేవలం వామపక్షాలే. హిందుత్వవాదాన్ని తెరపైకి తెచ్చిన ప్రతిసారీ తిప్పికొడుతోంది. కులవివక్ష, కులదురహంకార హత్యలపై క్షేత్రస్థాయిలో ఉద్యమిస్తోంది. కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులకు అండగా ఉంటూ వారి సమస్యలపై పోరాడుతోంది. ప్రజా సమస్యలపై ప్రజలతో మమేకమై 'ఎర్రజెండా' రాజీలేని పోరాటాలు చేస్తోంది. రానున్న కాలం పోరాటాల కాలంగా ప్రకటించింది.

ద్రావిడలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

ప్రజాశక్తి-గుడుపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి వివిధ రెగ్యులర్ పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏపీ వేణుగోపాలరెడ్డి తెలిపారు. ఏపీ పీజీ సెట్-2022 లో అర్హత సాధించిన అభ్యర్థులు జనవరి 3 వ తేదీ వర్సిటీ ప్రాంగణంలో చేపట్టే స్పాట్ అడ్మిషన్లలో పీజీ కోర్సుల్లో ప్రవేశాలను పొందవచ్చని పేర్కొన్నారు. ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ తెలుగు, ఎంఏ లింగ్విస్టిక్స్, ఎంఏ ఫోక్లోర్, ఎం ఏ హిస్టరీ, ఎంఏ ఫిలాసఫీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ, ఎమ్మెస్సీ మైక్రో బయాలజీ, ఎంఎస్సీ జువాలజీ, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, మాస్టర్ ఆఫ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సుల్లో ప్రవేశాలకు మెరిట్ ఆధారంగా అడ్మిషన్లను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కావున అర్హత గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో జనవరి 3 వ తేదీ స్పాట్ అడ్మిషన్లకు హాజరై ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్ సైట్ www.dravidianuniversity.ac.in లో చూడవచ్చని లేదా ఫోన్‌నెంబర్: 8331039620 ను సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రభుత్వ ఆదరణను ఓర్వలేక దుష్ప్రచారం



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రభుత్వ ఆదరణను ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్నారని.. గ్లోబల్ ప్రచారాన్ని నమ్మకండని పూతలపట్టు నియోజకవర్గం పరిశీలకులు తిప్పారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అరగొండ రోడ్డులోని కళ్యాణ మండపంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కన్వీనర్లు, సర్పంచులు, గ్రామ వాలంటీర్లతో మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశీలకులు తిప్పారెడ్డి, శాసనసభ్యులు ఎంఎస్ బాబు మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రజలకు అందిస్తున్న పథకాలను ఇంటింటికి తెలపాలని.. సంక్షేమ పథకాల్లో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని.. ప్రతిపక్ష నాయకులు అబద్ధాన్ని పదేపదే చెప్పి ప్రజలను మోసపూరితంగా తయారు చేస్తున్నారని చెప్పారు. వారు చేపడుతున్న గ్లోబల్ ప్రచారంతో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తలపెడుతున్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల్లో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతుందని తెలియచేసి నూతనంగా గ్రామ వాలంటీర్ వ్యవస్థ ప్రారంభించినామన్నారు. ప్రభుత్వానికి వస్తున్న మంచి ఆదరణ చూసి ఓర్వలేక దుష్ప్రచారాన్ని చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా, ఎంపీపీ అమరావతి, వైస్ ఎంపీపీలు శిరీష్‌రెడ్డి, జయకుమార్, జడ్పీటీసీ సోమశేఖర్, కోఆప్షన్ సభ్యులు ఫిరోజ్ అహ్మద్, సింగిల్ విండో ఛైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ నాధ సోమశేఖర్ గౌడ, కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మునిశేశ్వర సర్పంచులు బాలాజీ, ఉమాదేవి, వాణి ప్రియ, భారతి, సుబ్రమణ్యం, నాయకులు దొరస్వామి, ప్రకాశ్‌రెడ్డి, కృష్ణమూర్తి, కిషోర్‌కుమార్‌రెడ్డి, సర్దార్, నాయకులు పాల్గొన్నారు.

ప్రమాదానికి..హత్యకు తేడా తెలియదా?



ప్రజాశక్తి-వెదురుకుప్పం: కందుకూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన 'ఇదేం ఖర్మ..మనరాష్ట్రానికి' బహిరంగ సభలో అనుకోకుండా ప్రమాదవశాత్తు ఎనిమంది మతి చెందిన సంఘటనపై వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం వెదురుకుప్పం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు హత్యలకు అర్థాలు, తేడాలు తెలియకపోతే తెలుసుకొని మాట్లాడాలని ఆయన హితవు పలికారు. డ్రైనేజీని ఓపెన్ గా ఉంచడం ఎవరి తప్పో ముందు తెలుసుకోవాలని చెప్పారు. కందుకూరులో ఇంతకుముందు రోడ్లు ఎలా ఉన్నాయో.. అలానే ఉన్నాయని, అదే కూడలిలో జగన్మోహన్‌రెడ్డి 2019లో ఎన్నికల సభ నిర్వహించినప్పుడు అది ఇరుకు ప్రాంతం అని మీకు తెలియదా అని నిలదీశారు. గోదావరి నది కచ్చులూరు పడవ ప్రమాదంలో 55 మంది, అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోవడంతో 42 మంది, జంగారెడ్డిపాలెంలో కల్తీ మద్యం తాగి 27 మంది, తిరుపతి రుయా ఆసుపత్రిలో ఆక్సిజన్ అందక 23 మంది, యల్జీ పాలిమర్స్‌లో విషవాయువులు పీల్చి 13 మంది చనిపోయినపుడు మీ మాటలలో వాటిని ఏమనాలో చెబుతారా అని వైసీపీ నాయకుల్ని ఆయన ప్రశ్నించారు. అనుకోని దురదష్టకర సంఘటనలు చోటు చేసుకుంటే వారికి నివాళులర్పించడం, వారి బంధువులను, కుటుంబ సభ్యులను పరామర్శించడం చేయాల్సింది పోయి శవ రాజకీయాలు చేయడం ఏమిటన్నారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావతం కాకుండా అన్ని పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేసి, అందరితో కలిసి చర్చించి సలహాలు, సూచనలు ప్రభుత్వం తరపున భరోసా కల్పించాల్సింది పోయి విమర్శలకు దిగటం, మాటల దాడులకు పూనుకోవటం సహించరాని చర్యగా ఆయన అభివర్ణించారు. ఇలాంటి శవ రాజకీయాలను మానుకోవాలని ఆయన వైసీపీ నాయకులకు హితవు పలికారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా మాజీ కార్యదర్శి మోహన్ మురళి, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, నియోజకవర్గ ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బీఎం రవిప్రకాష్ నాయుడు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు వరప్రసాద్, మనోహర్ నాయుడు, శివ, చిరంజీవి నాయుడు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సంఘాల సేవలు మరువలేనివి

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘాల సేవలు మరువలేనివని మండల విద్యాశాఖ అధికారి ఎం. విజయకుమార్ అన్నారు. శనివారం ఎమ్మార్సీ భవనం వద్ద ఎస్టీయూ




నూతన సంవత్సర కాలమాన పట్టికను ఎస్టీయూ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యాశాఖలో ఏర్పడుతున్న కొత్త సమస్యల పరిష్కారానికి సంఘాలు మరింత కషి చేయాలని సూచించారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయవాణి సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ 2023 నూతన సంవత్సరంలో అందరికీ మేలు జరగాలని, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారంలో తమ వంతు కషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ ఎప్పుడూ ముందుంటుందని చెప్పారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేంద్రరాజు ప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్, నాయకులు చంద్రశేఖర్,బంగారమ్మ, దేవయ్య, న్యామతుల్లా, సుబ్రహ్మణ్యం,ఆటుకారు అమర్‌నాథ్, కార్తీక్, సర్దార్, నరేష్, షఫీ ఈశ్వరయ్య, నాగజ్యోతి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యం దిశగా ముందుకెళ్లాలి



ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రతి విద్యార్థి ఓ లక్ష్యాన్ని కలిగి ఉండాలని ఎంచుకొన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి కషి చేయాలని ఇండో అమెరికన్ శాస్త్రవేత డాక్టర్ జగదీశ్వరర్ అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను తన సోదరి విశ్రాంతి ఆంగ్ల అధ్యాపకురాలు ఉమాసుందరితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శాస్త్రవేత మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యం విద్యార్థుల్లో ఏర్పడినప్పుడే విద్యాభ్యాసం సులభతరంగా ఉంటుందన్నారు. ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోవడానికి కషి చేసే విద్యార్థులకు చేయూతనందిస్తామని ప్రోత్సాహించారు. సైన్స్ విభాగంలో యూనివర్శిటీ పరీక్షలతో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏటా నగదు బహుమతికి ప్రకటించారు. ఈ పథకం కింద రూ.25 వేలు కళాశాల బ్యాంకు ఖాతాతో పిక్సడ్ డిపాజిట్ చేయనున్నామని ప్రకటించారు. ఈ మొత్తంపై వచ్చే బ్యాంక్ వడ్డీనీ ప్రతి సంవత్సరం కళాశాలలో బీఎస్సీ లో అత్యధిక మార్కులు సాధించిన వారికి నగదు బహుమతి రూపంలో అందిస్తామన్నారు. అనంతరం శాస్త్రవేత డాక్టర్ జగదీశ్వరర్ విశ్రాంత ఆంగ్ల అధ్యాపకురాలు ఉమాసుందరిని శాలువతో ఘనంగా సన్మానించారు.

ముందస్తుగా కొత్త సంవత్సర వేడుకలు



ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని బలిజ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మనోహర్‌నాయుడు, విద్యార్థులు కలసి శనివారం ముందస్తు కొత్త సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ప్రధానోపాధ్యాయులు మనోహర్‌నాయుడు చేతుల మీదుగా కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుల బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి మొక్కలతో స్వాగతం

పులిచెర్ల: నేషనల్ గ్రీన్ కోర్ డివిజనల్ కన్వీనర్ రాజేంద్ర, గ్రీన్ మాస్టర్ వనపర్తి వెంకటసిద్ధులు ఆధ్వర్యంలో నూతన



సంవత్సరాన్ని పురస్కరించుకొని 'హ్యాపీ గ్రీన్ ఇయర్' కార్యక్రమాన్ని కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్జీసీ విద్యార్థులచే నిర్వహించి రాబోవు నూతన సంవత్సరానికి మొక్కలతో స్వాగతం పలుకుతూ పాఠశాల ఆవరణలో వివిధ రకాల క్రోటన్ మొక్కలు నాటినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోకల తాతయ్య తెలిపారు. ఈ సందర్భంగా గ్రీన్ మాస్టర్ వనపర్తి వెంకట సిద్ధులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వారికిష్టమైన మొక్కను నాటి రాబోవు నూతన సంవత్సరాన్ని 'గ్రీన్ ఇయర్' గా జరుపుకొని కాలుష్య రహిత పర్యావరణానికి కషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహమాలిని, రహమత్ బాషా, సైదుల్లా, గంగయ్య, శివరాజు, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మిథున్‌రెడ్డికి శుభాకాంక్షలు

వెదురుకుప్పం: గంగాధరనెల్లూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు రాజేష్, భానుప్రకాష్‌రెడ్డి శనివారం లోక్‌సభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిని కలిసి తిరుపతిలో శుభాకాంక్షలు తెలిపారు.

వైసీపీ పాలనతో విసిగిపోయారు..!



ప్రజాశక్తి-పాలసముద్రం: వైసీపీ పాలనలో ప్రజలు బాగా విసిగిపోయారని జీడీనెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భీమినేని చిట్టిబాబు అన్నారు. శనివారం శ్రీకావేరిరాజపురం పంచాయతీలో 'ఇదేం ఖర్మ.. మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకొంటూ 2019 నుంచి జరుగుతున్న అరాచకాలపై ప్రజలకు వివరించారు. సమస్యల్ని తెలుసుకోవడానికూ టీడీపీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీదే విజయమని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు శాంబశివం, మండల పార్టీ కోశాధికారి విజయ్ కుమార్, నియోజకవర్గ ఎస్ఎస్ఎల్ ప్రధాన కార్యదర్శి అరుల్నాథన్, శ్రీకావేరిరాజుపురం మాజీ ఎంపీటీసీ బాబు నాయుడు, రైతు కార్యనిర్వాహక కార్యదర్శి భాస్కర్‌నాయుడు, నియోజకవర్గ ఐటీడీపీ అధికార ప్రతినిధి కంఠం ప్రతాప్ నాయుడు , మండల ఐటీడీపీ అధ్యక్షులు నాగరాజు, ఆంజనేయులు, త్యాగనాయుడు, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం



ప్రజాశక్తి-యాదమరి: కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడి కాలు విరిగి చికిత్స పొందుతున్న పేరకూరు పట్నం గజేంద్రకి దాతలు నుంచి సేకరించిన రూ.లక్ష వైద్య ఖర్చులు నిమిత్తం కారంకి ఫౌండేషన్, గౌడ్స్ హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధులు కారంకి వెంకట శివ నారాయణ, జంపన అంకమ్మ రావు, మోపిదేవి, వంగా రాములు గౌడ్, జన్ను శ్రీనివాసరావు, రంభా జయచంద్ర కారంకి ఫౌండేషన్ ద్వారా గజేంద్రకు రూ.10 వేలు చెక్కును అందించారు. 184.గొల్లపల్లి సర్పంచ్ రంభా పరంధామ గౌడ్, యం.పి.టి.సి. రంభా పల్లవి రాధాకష్ణ గౌడ్, కల్లు గీత సొసైటీ సంఘం అధ్యక్షులు పట్నం తులసీరామ్ చేతుల మీదుగా సాయం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కల్లు గీత కార్మికులు తప్పనిసరిగా జీవిత ప్రమాద బీమా చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సహాయాన్ని బాధితులకు సకాలంలో అందించాలని కోరారు. కార్యక్రమంలో పేరకూరు కల్లు గీత కార్మిక సంఘం నాయకులు పట్నం సుబ్రహ్మణ్యం, రాచపల్లి వేణుగోపాల్, సంగీతం నాగరాజు, సంగీతం లోకేష్ గౌడ్, జ్యోతి గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అమ్మాయిల్లో పోటీతత్వం పెరిగింది



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి విద్యా సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, తద్వారా కార్పొరేట్ తరహా విద్య ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్నదని రాష్ట్ర ప్రభుత్వ విదేశీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జ్ఞానేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం డిఆర్‌డిఏ సమావేశపు మందిరంలో ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 20మంది ప్రతిభావంతులైన 10వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేలు చొప్పున స్కాలర్‌షిప్‌లను చిత్తూరు, పలమనేరు, జిడి.నెల్లూరు, పూతలపట్టు మండలాల్లోని విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర విదేశీ వ్యవహారాల సలహాదారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్కరణల్లో భాగంగా అమలు చేస్తున్న పథకాలు విద్యాభివద్ధికి తోడ్పడుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యాభివద్ధికి కషి చేస్తామన్నారు. చిత్తూరు నగర మేయర్ ఆముద మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అమ్మాయిల్లో పోటీతత్వం ఎక్కువగా ఉన్నదని, ఇది స్వాగతించదగ్గ విషయమని, పోటీతత్వంతో విద్యలో రాణించేందుకు మెరుగైన ఫలితాలు సాధించేందుకు తోడ్పడుతుందన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ స్కాలర్ షిప్‌లు విద్యార్థులకు ప్రోత్సహకమని, వచ్చే సంవత్సరంలో కూడా ఈ విధంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో జిల్లాలో 100మినరల్ ప్లాంట్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డీఈఓ విజయేంద్రరావు మాట్లాడుతూ నాటా వారు అందిస్తున్న ఈ ప్రోత్సాహకంను మరువకుండా మీరు నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకొని మరెంతో మందికి స్ఫూర్తి కావాలన్నారు. చిత్తూరు నగర డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉత్తర అమెరికా తెలుగు సమితి ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పిల్లలకు ప్రోత్సాహకంగా స్కాలర్ షిప్‌లు అందించడం వారి సేవా దక్పథంను ప్రతిబింబిస్తున్నదని వారికి ధన్యవాదాలు తెలిపారు. నాటా సెక్రటరీ నాగరాజు మాట్లాడుతూ నాటా ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని, విభిన్న ప్రతిభావంతులకు వీల్‌చైర్ పంపిణీలతో పాటు విద్యాభివద్ధికి తోడ్పాటును అందించేందుకు స్కాలర్ షిప్ లను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. చిత్తూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ పలు సేవాకార్యక్రమాలు చేపట్టి ప్రజలను ఆదుకుంటున్న నాటా వారికి ధన్యవాదాలు తెలుపుతూ మరిన్ని సేవా కార్యక్రమాలను జిల్లా లో చేపట్టాలని తెలిపారు.

కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలి

పజాశక్తి-పలమనేరు: సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిశీలకులు అబ్దుల్ ఖలీల్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ, రూరల్ మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తున్న వాలంటీర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్



ఛైర్‌పర్సన్ పవిత్ర మురళీకష్ణ , వైస్ ఛైర్మన్ చాన్మ కమల్ బాషా, కిరణ్ కుమార్ తదితర నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఇ.సి.టి.సి కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు శనివారం లంచ్ బాక్స్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసిటిఎస్ కౌన్సిలర్ బాబు మాట్లాడుతూ వంకరవారిపల్లి ప్రాథమిక పాఠశాల పనిచేస్తున్న ఉపాధ్యాయులు ప్రభుత్వ ఆసుపత్రిలోని పారిశుద్ధ కార్మికులకు లంచ్ బాక్సులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులను గుర్తించి వారికి ప్రోత్సాహలు అందించి ప్రజాసేవకు పనిచేసే విధంగా సహకరించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పకడ్బందీగా సమ్మేటివ్ పరీక్షలు

ప్రజాశక్తి-పలమనేరు: అన్ని యాజమాన్య పాఠశాలలో సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారిణి లీలారాణి తెలిపారు. శనివారం మండలంలోని జిల్లా ఉన్నత పాఠశాల, రూరల్ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 4వ తేదీ నుంచి సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు యథావిధిగా జరుగుతాయని.. ఎలాంటి మార్పు లేదని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీఆర్పీ రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

నగరిలో క్రీడాపోటీలు

ప్రజాశక్తి-నగరి: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని నెహ్రూ యువ కేంద్రం, బెస్ట్ విలేజ్ డెవలప్మెంట్ సంఘం సంయుక్తంగా నిర్వహించు బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జాతీయ యువజన సేవ కార్యకర్త అత్తూరు విజయ కుమార్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నగరి మున్సిపల్ కమిషనర్.వెంకటరామిరెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్, ఐఆర్‌డీఎస్ గోవిందస్వామి, గ్రామ వార్డు సచివాలయ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ.తిరుమాలయ్య, తెలుగు విభాగం ధర్మారావు, పీడీ లు.ప్రేమ్ కుమార్,,చంద్రశేఖర్, నెహ్రూ యువ కేంద్ర కార్యకర్తలు దీపా, ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

వన్నెకుల క్షత్రియ అధ్యక్షుడిగా సంపత్

ప్రజాశక్తి-గుడిపల్లి: మండల వైసీపీ వన్నెకుల క్షత్రియ అధ్యక్షుడిగా పి. బి.వాడ గ్రామానికి చెందిన సంపత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకొనున్నట్లు ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు పదవి ఇచ్చినందుకు సహకరించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎమ్మెల్సీ భరత్ కు కతజ్ఞతలు తెలిపారు . వన్నెకుల క్షత్రియ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలోని డీఈవో ఛాంబర్లో యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను శనివారం డీఈవో ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయేంద్ర రావు మాట్లాడుతూ యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు ఓ వైపు పోరాడుతూనే మరో వైపు విద్యారంగ పరిరక్షణ కొరకు పదవ తరగతి విద్యార్థుల కోసం మోడల్ పేపర్లు రూపొందించి అతితక్కువ ఖర్చుకే అందజేయడం అభినందనీయమన్నారు. యుటిఎఫ్ రూపొందించిన డైరీ ఉపాధ్యాయులతో పాటు, ఉద్యోగ వర్గాలందరికీ ఎంతో ఉపయుక్తంగా ఉందన్నారు. సెలవు నిబంధనలు, సర్వీస్ విషయాలతో పాటు ముఖ్యమైన ప్రభుత్వ ఉత్తర్వులు అన్నింటిని డైరీతో పాటు అనుబంధ పుస్తకంగా ఇవ్వటం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ విద్యాపరిరక్షణ కోసం యుటిఎఫ్ ఎప్పుడూ తనవంతు పాత్రను పోషించాలని ఆయన కోరారు. ఉపాధ్యాయుల సమస్యలతో పాటు విద్యారంగ అభివద్ధికి సంబంధించిన విషయాలు తమ దష్టికి తీసుకొని వస్తే తప్పకుండా వాటి పరిష్కారానికి కషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి టి. రఘుపతిరెడ్డి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సుధాకర్ రెడ్డి, జీవి.రమణ, జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం.సోమశేఖర నాయుడు, జిల్లా సహాధ్యక్షులు పిఆర్.మునిరత్నం, ఎస్.రెహానా బేగం, నాయకులు శేఖర్, సిపి ప్రకాష్, రెడ్డెప్ప నాయుడు, కష్ణ మూర్తి, గాలి సురేష్, దక్షిణామూర్తి, మనిగండన్, దీనావతి, ఏకాంబరం, కుప్పరాజు, రాజేష్ కుమార్, సారథి, రవీంద్ర, గణేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్వరరెడ్డిలకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: నేషనల్ ఫెడరేషన్ హుమనరైట్స్ కౌన్సిల్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఫ్యామిలీ వెల్ఫేర్ లో పనిచేస్తున్న లోకేశ్వరరెడ్డి కాశిరాళ్ల ఎంపిటీసిలను



జాతీయ ఉపాధ్యక్షులుగా (పోలికల్ ఇష్యూస్) నియమించిన్నట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లోకేశ్వర్‌రెడ్డి మరిన్ని అత్యునత పదవులు పొందాలని శ్రీనివాసరెడ్డి ఆకాక్షించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడా పోటీలు ప్రారంభం



ప్రజాశక్తి-పెద్దపంజాణి: నిడిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలను జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు శనివారం ప్రారంభించారు. జడ్పీ ఛైర్మన్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డప్ప, జడ్పీటీసీ సుష్మా కీర్తి, కన్వీనర్ బాగారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ హేమంత్ రెడ్డి, సర్పంచ్‌తోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం న్యూస్

భర్తచేతిలో భార్య దారుణహత్య



ప్రజాశక్తి-కార్వేటినగరం: భర్త చేతిలో భార్య అతి కిరాతకంగా హత్య చేయబడిన సంఘటన శనివారం మండల పరిధిలోని టీకేఎం పేట దళితవాడలో చోటు చేసుకుంది. డీఎస్పీ రవికుమార్ కథనం మేరకు.. టీకేఎం పేట గ్రామానికి చెందిన మురళీ కుమారుడు పవన్ కుమార్ (23)కు పచ్చికాపల్లం గుట్టమీద దళితవాడకు చెందిన జ్యోతి(19)తో మూడు సంవత్సరాల క్రితం వివాహమైంది. పెళ్లి అయిన ఏడాది నుంచి టీకేఎం పేట గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని భార్య జ్యోతిని వేధించేవాడు. శనివారం పవన్ కుమార్ వివాహేతర సంబంధం పెట్టుకున్న మహిళతో ఫోన్లో మాట్లాడడం గుర్తించిన జ్యోతి ఆ విషయమై భర్తను నిలదీయడంతో అగ్రహించిన పవన్ కుమార్ జ్యోతిని గోడకేసి గట్టిగా కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: సాకేఊరు సమీపంలోని జాతీయ రహదారిపై శనివారం ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో బైరెడ్డిపల్లికి చెందిన వసీం(23) అక్కడికక్కడే మృతిచెందాడు.

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని నల్లగాంపల్లి సమీపంలో వేపనపల్లికి చెందిన కష్ణయ్య కుమారుడు పుష్పరాజ్, కీరమంద గ్రామానికి చెందిన కన్నయ్య కుమార్తె కుమారి ఇరువురు నలగంపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళుతుండగా కారు ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.

కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి



ప్రజాశక్తి-పలమనేరు: కుప్పం ప్రాజెక్టు పరిధిలోని సీడీపీవో అంగనవాడీ వర్కర్లు, హెల్పర్లపై కక్ష సాధింపు చర్యలను మానుకోవాలని పలమనేరు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు భారతి, శ్యామల డిమాండు చేశారు. శనివారం పలమనేరు ప్రాజెక్టు పరిధిలోని సీఐటీయూ ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించిన అనంతరం సీడీపీవోకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పం ప్రాజెక్టు పరిధిలో కేంద్రాలను పరిశీలించకుండానే అకారణంగా లేనిపోని ఆరోపణలతో నెలవారీ జీతాల్లో కోత విధిస్తున్నారని వాపోయారు. ప్రాజెక్టు పరిధిలో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయని.. సంబంధిత ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఓబుల్‌రాజు, ఆయత్వా జిల్లా నాయకురాలు భువనేశ్వరి, కేవీపీఎస్ జిల్లా నాయకులు ఈశ్వర్ పాల్గొన్నారు.

16న రాయల విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ

ప్రజాశక్తి-పలమనేరు: పట్టణ సమీపంలోని పీజేసీ కళ్యాణ మండపం వద్ద శనివారం బలిజ కులస్తుల సమావేశాన్ని అధ్యక్ష కార్యదర్శులు పీజేసీ బాబు, కిరణ్, గౌరవ అధ్యక్షులు సుధాకర్, ఆకుల గజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ జనవరి 26 న 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించాలని, ఫిబ్రవరి 16న శ్రీకష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ చేయాలని తెలిపారు. నియోజకవర్గంలోని బలిజ కులస్తులందరికీ బలిజ అభ్యుదయ సేవా సంఘం తరపున క్యాలెండర్ పంపిణీ చేయాలన్నారు. చదువుకుంటున్న పేదలకు ఆర్థిక సహాయం చేసేందుకు పెద్దలు నిర్ణయించారు. కార్యక్రమంలో దైవప్రసాద్, శంకర, కిషోర్, జానకి, కోటి, వాసు, రఘు, శ్యామ్, శివ, రవి, నరసింహులు, శ్రీధర్, జనార్ధన్, చంద్ర, జీవా, ధనపాల్ శ్రీధర్, గిరిలతోపాటు బలిజ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందించాలి

ప్రజాశక్తి-పులిచెర్ల: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులందరికీ అందించాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి రవికుమార్ తెలిపారు. పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లి సచివాలయాన్ని శనివారం రవికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ రికార్డులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ప్రజా ఫిర్యాదుల రిజిస్టర్ తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో సచివాలయ వ్యవస్థను అమలుచేస్తోందని, ప్రజలకు అందించే మెరుగైన సేవలకు సచివాలయాలు వేదికలు కావాలన్నారు. ప్రజలనుండి వచ్చిన ఫిర్యాదులను నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలతో స్నేహభావంతో మెలగాలని, ప్రభుత్వానికి మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీబాబు, డిజిటల్ అసిస్టెంట్ గౌతమి, మహిళా పోలీసు ప్రియ, అగ్రికల్చర్ అసిస్టెంట్ ఉదయశ్రీ, వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు డీఎంపురం విద్యార్థులు

ప్రజాశక్తి కార్వేటినగరం: రాష్ట్ర స్థాయి నెట్ బాల్ క్రీడలకు డీఎం పురం విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్ఎం నమశ్శివాయ తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణంలో రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ నెల 30న పుత్తూరు మండలంలోని గొల్లపల్లి ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన అండర్-17 జిల్లా స్థాయి నెట్బాల్ క్రీడల్లో పీ.హరికష్ణ, జ్యోత్స్న, అలాగే అండర్ -14 విభాగంలో ధర్మతేజ, కావేరిలు సత్తాచాటారని, జనవరి 11నుంచి 13 వరకు నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు గ్రామంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని హెచ్ఎం తెలిపారు. అనంతరం విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తర్ఫీదు ఇస్తున్న పీఈటీ తిరుమలరాజును కూడా అభినందించారు.

గృహనిర్మాణాల్లో చిత్తూరు మొదటిస్థానం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనుల్లో రాష్ట్రంలోనే చిత్తూరు జిల్లా మొదటి స్థానంలో ఉందని ఆ శాఖ జిల్లా పీడీ టి.పద్మనాభం అన్నారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం, ఆవలకొండ గ్రామాల్లో జరుగుతున్న జగనన్న ఇళ్ల నిర్మాణాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లాకు 73,628 ఇళ్లుమంజూరు కాగా.. ఇప్పటివరకు జిల్లాలో 66, 233 ఇళ్ల వివిధ స్టేజీల్లో నిర్మాణాలు సాగుతున్నాయని.. ఇందుకు గాను రూ.644 కోట్లు బిల్లులను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశామన్నారు. జిల్లాలో 17,628 ఇళ్లు పూర్తికాగా.. మిగిలిన వాటిలో 11,568 ఇళ్లు మోల్డింగ్ వేశారని, 7,297 ఇళ్లు రూఫ్ లెవెల్‌లో ఉన్నాయని.. 18,318 ఇళ్లు పునాదులు వేశారని, 11,177 ఇళ్లు పునాదుల పనులు ప్రారంభిస్తున్నారని తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు పండుగ నెల సమస్యతో నిర్మాణాలకు కొంత ఆలస్యం చేస్తున్నారని, సంక్రాంతి పండుగ తర్వాత నిర్మాణ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో మండల హౌసింగ్ ఇన్‌ఛార్జి ఏఈ శ్రీధర్, వర్క్ఇన్‌స్పెక్టర్ గీత, ఇంజినీరింగ్ అసిస్టెంట్ యువరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: ఆలప్పల్లి పంచాయతీలోని ఎంపీయూపీ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శనివారం ఎంపీపీ అగస్తీ రెడ్డెప్ప, సర్పంచ్ రమణారెడ్డి, ఎంపీటీసీ నారాయణ స్వామి చేతుల మీదుగా ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.